

చట్టాలపై అవగాహన కల్పిస్తున్న జడ్జి సరిత

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం

దంతాలపల్లి, అక్టోబర్ 28 : విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తొర్రూర్ జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి, మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ మట్టా సరిత అన్నారు. న్యాయసేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని దంతాలపల్లి, పెద్దముప్పారం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా చదువుపై దృష్టి పెట్టాలన్నారు. మొబైల్ వ్యాన్ (చైతన్య రథం) ద్వారా న్యాయ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మైనర్లు వాహనాలు నడపడం చట్ట రీత్యా నేరమని తెలిపారు. పెద్దముప్పారం గ్రామంలో పోస్టు ఆఫీస్ దగ్గర ఆగి పెన్షన్ తీసుకుంటున్న వృద్ధులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం అమ్మ ఒడి ఆశ్రమాన్ని సందర్శించి అనాథ వృద్ధుల బాగోగులను అడిగి తెలుసుకొని, పండ్లు, బ్రెడు అందజేశారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అశోక్, ఎస్సై రమేశ్‌బాబు, న్యాయవాదులు కృపావణి, విజయ, కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు విధులు నిర్వర్తించాలి

మహబూబాబాద్, అక్టోబరు 28 : కేంద్ర ఎన్నికల కమిషషన్ ఆదేశాలు, సూచనల ప్రకారం జర్నలిస్టులు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శశాంక సూచించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఎంసీఎంసీ(మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ సెల్)లో తెలంగాణ రాష్ట్ర శాసనసభ 2023 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు విధులు ఏ విధంగా నిర్వహించాలో కలెక్టర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోషల్ మీడియా, యూట్యూబ్ చానల్‌ల నిర్వాహకులు, పీడీఎఫ్‌పత్రికలు, కేబుల్ చానల్‌ల పాత్రికేయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు..

దంతాలపల్లి, అక్టోబర్ 28 : పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని దంతాలపల్లి పోలీసుల ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సమర్థవంతమైన పోలీసింగ్ కోసం సాంకేతిక పరిజ్ఞాన వినియోగం అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించగా, ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులు మొదటి బహుమతి శ్రీవాణి రూ. 1500, ద్వితీయ బహుమతి కీర్తి రూ. 1000, తృతీయ బహుమతి అక్షయ రూ. 500 నగదును ఎస్సై రమేశ్‌బాబు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వేణుమాధవ్‌రెడ్డి, ఉపాధ్యాయులు యాకయ్య, శ్రీనివాస్, యాకమల్లయ్య, ప్రవీణ్, మధుకర్ పాల్గొన్నారు.

## 30న సమావేశం విజయవంతం చేయాలి

డోర్నకల్, అక్టోబర్ 30 : ఈ నెల 30న ఉదయం 10 గంటలకు డోర్నకల్ పట్టణం బీషప్ అజరయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా డోర్నకల్ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ హాజరు కానున్నట్లు శనివారం మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అన్నారు. డోర్నకల్ మున్సిపాలిటీ, గ్రామాల్లో నుంచి 5000 మంది బీఆర్ఎస్ కార్యకర్తలను రానున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## బీరిశెట్టిగూడెంలో క్షుద్రపూజల కలకలం..

దంతాలపల్లి, అక్టోబర్ 28 : దంతాలపల్లి మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామంలో క్షుద్రపూజల కలకలం రేపాయి. గ్రామంలోని శ్రీనివాస్‌రెడ్డి ఇంట్లో గోడ పక్కన శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు క్షుద్రుపూజలు చేశారు. శనివారం ఉదయం లేచి చూసిన శ్రీనివాస్‌రెడ్డికి గోడ పక్కన బొమ్మ, పసుపు, కుంకమ, నిమ్మకాయలతో క్షుద్రపూజలు చేసినట్లు కనిపించడంతో ఒక్కసారిగా భయాందోలనకు గురై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. క్షుద్రపూజలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బయ్యారంలో పోలీసుల కవాతు..

బయ్యారం అక్టోబర్ 28 : ఎన్నికల నేపథ్యంలో బయ్యారం ఎస్సై ఉపేందర్ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులు సంయుక్తంగా గంధంపల్లి, బయ్యారం గ్రామాల్లో శనివారం పోలీస్ కవాతు నిర్వహించారు. గ్రామాల్లోని పూర వీదుల్లో పర్యటించి, అనంతరం వాహన తనిఖీలు చేశారు. ఎస్సై ఉపేందర్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఈ కార్యక్రమంలో గార్ల ఎస్సై వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


కేంద్ర బలగాలతో ఎస్సై ఉపేందర్, వెంకన్న


స్టేషన్‌ఘన్‌పూర్‌లో జరిగిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తన్నీరు హరీశ్‌రావు, చిత్రంలో మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి, ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీ పసునూరి ఎమ్మెల్యే అరూరి రమేశ్


స్టేషన్‌ఘన్‌పూర్‌లో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి హరీశ్‌రావు, చిత్రంలో ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి, ఎమ్మెల్యే రాజయ్య

# స్టేషన్‌ఘన్‌పూర్ గులాబీ కంచుకోట

- ఇక్కడ ఎగిరేది బీఆర్ఎస్ జెండానే
- కాంగ్రెస్ హయాంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎట్లుండె.. ఇప్పుడెట్లున్నది ప్రజలు ఆలోచించాలె
- గోదావరి జలాలతో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన బీఆర్ఎస్‌ను మరోసారి ఆశీర్వదించాలె
- కడియం శ్రీహరిని భారీ మెజారిటీతో గెలిపించాలె
- రాజయ్య, కడియం కలిసిపోయి ఇక్కడ గెలుపు ఖాయమైంది
- రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- స్టేషన్‌ఘన్‌పూర్‌లో బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సభ
- హాజరైన మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి


సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు

స్టేషన్‌ఘన్‌పూర్/జఫర్‌గఢ్/చిల్పూరు, అక్టోబర్ 28 : గులాబీ పార్టీకి స్టేషన్‌ఘన్‌పూర్ కంచుకోట లాంటిదని, కడియం, ఎమ్మెల్యే రాజయ్య ఇద్దరు కలిసిపోయి నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమైందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో శనివారం సాయంత్రం బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. 'స్టేషన్‌ఘన్‌పూర్‌లో తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధి మీ కండ్ల ముందున్నది. ఒకనాడు కరువు విళయ తాండవం చేసిన ఈ ప్రాంతానికి గోదావరి జలాలు తెచ్చి సస్యశ్యామలం చేసిన బీఆర్ఎస్‌ను మరోసారి ఆశీర్వదించాలని' ప్రజలను కోరారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తామని, దళిత బంధు ఇస్తామని, జాగ ఉన్న వారికి గృహలక్ష్మి కింద ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించిందని, బీఆర్ఎస్ పార్టీ గత ఎన్నికల మ్యానిఫెస్టోలో లేనివాటిని కూడా అమలు చేసిందని గుర్తుచేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందని, పగటి పూట పది గంటల కరెంటు ఇస్తామని చెప్పి 5 గంటలు కూడా ఇవ్వలేదని, ప్రతి మనిషికి 6కిలోల బియ్యం ఇస్తామని, ఇలాంటి హామీలు ఎన్నో ఇచ్చిన కాంగ్రెస్, ఒక్క దానికి కూడా నెరవేర్చలేదన్నారు. కానీ, బీఆర్ఎస్ మాటలు తక్కువ చేతలు ఎక్కువ అన్నారు. రాదనుకున్న తెలంగాణను సాధించిందని, ఆసరా పెన్షన్లు, కల్యాణ లక్ష్మి, వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు, రైతు బంధు, రైతు బీమా వంటి అనేక పథకాలను అమలు చేసి చూపించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని, మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే రాజయ్యకు, ఆయన అనుచరులకు రానున్న రోజుల్లో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఎమ్మెల్యే రాజయ్య, కడియం శ్రీహరి ఇద్దరూ అనుభవం ఉన్నవారని, ఇద్దరూ పార్టీకి ముఖ్యమేనని, రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తారని, కడియం గెలుపు కోసం రాజయ్య, ఆయన అనుచరులు కృషి చేయాలని కోరారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

ఆత్మీయ సమావేశంలో కళాకారుల ఆట, పాటలు అలరించాయి. కళాకారులు కడియం శ్రీహరిపై పాడిన పాటకు స్పందించిన గొల్ల కురుమ వృద్ధుడు గొంగడితో గులాబీ జెండాతో వచ్చి నృత్యం చేసి పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచాడు.

**బీఆర్ఎస్‌లోకి పీసీసీ రాష్ట్ర కార్యదర్శి చేపూరి వినోద్**

స్టేషన్‌ఘన్‌పూర్ మండలం చాగల్లుకు చెందిన పీసీసీ రాష్ట్ర కార్యదర్శి చేపూరి వినోద్ మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్, బీఆర్ఎస్ నాయకుడు స్వామిగౌడ్, మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, జడ్పీటీసీలు ఇల్లందుల బేబీ శ్రీనివాస్, గుడి వంశీధర్‌రెడ్డి, పిట్టల సరిత, ఎంపీపీలు కందుల రేఖా గట్టయ్య, నిమ్మ కవిత, చిట్ల జయశ్రీ, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్, రఘునాథపల్లి మండలాల అధ్యక్షులు మాచర్ల గణేశ్, వారాల రమేశ్, మాజీ మార్కెట్ చైర్మన్లు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, అన్నం బ్రహ్మారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బెలిదె వెంకన్న, గట్టు రమేశ్, బూర్ల శంకర్, పోగుల సారంగపాణి, మామిడాల లింగారెడ్డి, పెసరు రమేశ్, ఇల్లందుల ప్రతాప్, రజాక్ యాదవ్, గన్ను నర్సింహులు, గుర్రం రాజు, తోట సత్యం, తెల్లాకుల రామకృష్ణ, ఎల్మకంటి నాగరాజు, కడియం యువసేన సభ్యులు జీడి ప్రసాద్, ఇల్లందుల విజయ్, హఫీస్, సంపత్‌రాజ్, మేకల శ్రీకాంత్, కొర్ర వెంకటేశ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పాలనలోనే భూముల విలువ పెరిగింది

–మంత్రి ఎర్రబెల్లి



బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టులు అందుబాటులోకి వచ్చిదేవాదుల ద్వారా గోదావరి జలాలు తరలివచ్చాయి. రెండు పంటలకు సాగునీరు అందుతున్నది. సాగు విస్తీర్ణం పెరిగింది. భూముల విలువ పెరిగింది. దేవాదుల పథకాన్ని సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు పట్టుబట్టి పూర్తి చేయించారు. ఎన్నికల్లో కడియం శ్రీహరి గెలుపునకు ఎమ్మెల్యే రాజయ్య ముందుండి పనిచేస్తానని చెప్పారు. కడియం శ్రీహరి, తాటికొండ రాజయ్య సమన్వయంతో

## కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలి

–మంత్రి సత్యవతి రాథోడ్



స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి కడియం శ్రీహరిని ఉమ్మడి జిల్లాలోనే ఎవరూ ఊహించని భారీ మెజార్టీతో గెలిపించాలి. రాజకీయ అనుభవం ఉన్న కడియం శ్రీహరి నాకు గురుతుల్యులు. నియోజకవర్గాన్ని ఇద్దరు మాజీ ఉప ముఖ్యమంత్రులు ఐక్యంగా నిలిచి అభివృద్ధిలో ముందుంచుతారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అమలు కాని హామీలిస్తూ అధికారం కోసం అర్రులు చాస్తున్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న సీఎం కేసీఆర్‌ను హ్యాట్రిక్ ముఖ్యమంత్రిని చేయాలి.

## నియోజకవర్గ ప్రజలను కాపాడుకుంటా

–ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి



స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజలతోనే నా రాజకీయ జీవితం ముడిపడి ఉంది. నన్ను పలుమార్లు గెలిపించి ఈ స్థాయికి తీసుకొచ్చిన ప్రజలకు రుణపడి ఉంటా. ఈ ఎన్నికల్లో మరోసారి నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే రానున్న ఐదేళ్లలో మీకు సేవకుడిగా ఉంటూ మిమ్మల్ని కాపాడుకుంటా. ఈ నియోజకవర్గానికి దళితబంధు 1100 యూనిట్లు, గృహలక్ష్మి పథకంలో మూడు వేల ఇళ్లు మంజూరయ్యాయి. నేను గెలిచాక దళితబంధు పథకంలో మరో 1000 యూనిట్లతోపాటు మూడు వేల డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కోరుతా. నేను, ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుకుని అర్హులైన లబ్ధిదారులకు వీటిని అందజేస్తాం.